గురునాథం గారి అబ్బాయి చి. గోపీ, వూరికే తమాషాగా ప్రేమనాటకం ఆడటానికి పోయి నిజంగానే ప్రేమలో పడ్డాడు. బ్యూటీపార్లర్ (స్త్రీలను శృంగారించుట మరియు అలంకార కళ నేర్పేటువంటి సంస్థ) నడిపేటటువంటి అందకత్తె లోలిటా అతని కళ్ళల్లో 'లవ్' అనేటువంటి ద్రావకం చుక్కలు వేసింది. ఇక అప్పటి నుంచి గోపీకి ఎటు చూసినా, ఎక్కడ చూసినా లోలిటాయే కన్పడుతూ వచ్చింది. ఈ పిల్ల అసలుపేరు లలిత. కాని దానిని ఫేషన్‌బుల్‌గా మార్చింది.

గురునాథంగారి యిద్దరు ముగ్గురు పరిచితులు, స్నేహితులు చెప్పారు: "మీ గోపీ మ్యాజిక్ బ్యూటీ పార్లర్ ముందు పచార్లు చేస్తూ కనబడుతూ వుంటాడు. ఒక మాటు హోటలులో ఒక అమ్మాయితో పాటు కూడా చూసాం." మొదట్లో గురునాథంగారు ఈ కబుర్లన్నీ పరిహాసంగా, లయిట్లీగా- తీసికొన్నారు. అయితే కానూవచ్చు అనిపించింది. జీవితంలో యవ్వనం ప్రవేశించినప్పుడు ప్రపంచమంతా టెక్నికలరుగా కన్పడుతుంది గదా, అని ఎన్నడో విన్న మాటలు తలంపునకు వచ్చాయి.

కానీ గురునాథంగారి భార్య సుబ్బమ్మగారు, జాగ్రదావస్థలో పడింది. ఆమె అన్నది: "ఓ, మిమ్మల్నే విన్నారా? మన చిరంజీవి ఒక పిల్ల ప్రేమకలాపంలో పడ్డాట్ట."

గురునాథంగారు అన్నారు: "కుర్రవాడు ఆడపిల్ల ప్రేమలోనే కదా పడేది! అట్లా కాకుండా పిల్లిని, గేదెని ప్రేమిస్తాడా?"

సుబ్బమ్మగారికి చికాకు వేసింది: "ఇదేమి హాస్య వ్యవహారం కాదు. ఇప్పటి నవ్వు రేపటి ఏడుపు క్రింద మారిపోతుంది. ఎవతో బ్యూటీపార్లర్ సంస్థ నడిపే అమ్మాయి వలలో చిక్కిపోయాడు."

గురునాథంగారు యిప్పటికీ ఎగతాళి మూడ్‌లోనే వుండిపోయాడు. ఆయన అన్నాడు: "ఇంటికి బ్యూటీ పార్లర్ అమ్మాయి కోడలుగా వచ్చిందంటే నీ అయ్రిబో చక్కగా అందంగా తీర్చి దిద్దుతుంది. చక్కగా మొహానికి గులాబి పవుడరు అద్దుతుంది. నీ గోళ్లకు రంగు వేస్తుంది- అవ్వగారిని అందమైన పడుచుగా మార్చేస్తుంది. నీ తల వెంట్రుకలకు ఎటు వంటి డయి రాస్తుందంటే..."

సుబ్బమ్మగారికి బాగా కోపం వచ్చింది: "నేను అవ్వనా? అయితే మీరెక్కడ అందమైన పడుచువారూ? పాత నూలుబట్ట మాదిరిగా ముడుతలు పడిపోయిన ఆ మొఖం కొంచెం అద్దంలో చూసుకోండి! తలమీద అంగుళం పొడుగున్న ఒక్క వెంట్రుకయినా చూపించండి! ఇటువంటి పరిస్థితిలో నన్ను ముసలి అవ్వ అనటం మొదలెట్టారా?"

గురునాథంగారు ఈ ఆక్రమణకు తట్టుకోలేక కొంచెం వెనుకంజ వేసాడు: "మంచిదమ్మా, మంచిది. ఇక నా గుణగానం ఆపు. మనం కాంప్రమయిజ్ చేసుకుందాం. నువ్వూ యవ్వనంతో వుట్టిపడుతున్న యువతివే, నేనూ పడుచువాణ్ణే సరా?"

సుబ్బమ్మగారన్నది: "మీకు ఖచ్చితంగా చెపుతున్నాను, వినండి. అటువంటి పిల్లను నా యింట్లో అడుగుపెట్టనివ్వను."

ఒకమాటు గురునాథంగారు గోపీ ఒక అమ్మాయితో స్కూటరు మీద పోతూవుంటే చూసాడు. తనకు ఎదురుగుండానే స్కూటరు దూసుకుపోయింది. ఆయన వెనక్కి తిరిగి అదేపనిగా స్కూటరు వైపు చూస్తూ నెమ్మదిగా అడుగులు వెయ్యడం మొదలు పెట్టాడు. రోడ్డుమీద నుంచి పోయే ఒకరిద్దరు యువకులు ఆయనతో పరిహాసంగా అన్నారు: "తాతగారూ, ఎటువైపుకు దృష్టి పెట్టుకొని నడుస్తున్నారు? వచ్చేపోయే ఆటో రిక్షాలను కూడా కొంచెం గమనించండి మహాశయా!"

మరొకడు కామెంటు చేసాడు: "తాతగారు ఈ వయస్సులో కూడా రొమాన్‌టిక్‌గా అగుపడుతున్నారు!"

గురునాథం గారికి చికాకు వేసింది. గోపీ యింటికి వచ్చాడు. అతను కూడా స్కూటరు మీదనుంచి పోతూ తండ్రిని చూసాడు. అందుచేత కొంచెం సందిగ్ధావస్థలో పడ్డాడు. అతను అన్నాడు: "నాన్నగారూ, ఇవ్వాళ చాలా యిబ్బంది కల్గింది. నా స్నేహితుడి చెల్లెలు స్లిప్ అయింది, కాలు బెణికింది..."

గురునాథంగారు మనస్సులో అనుకున్నాడు: "నాయనా, స్లిప్ నువ్వు అయినట్లుగా తోస్తోంది..."

గోపీ అంటాడు: "ఎంతసేపు చూసినా రిక్షా దొరకలేదు. చివరికి నేనే ఆ అమ్మాయిని స్కూటరు మీద తీసికొనివెళ్ళి యింటి దగ్గర దిగబెట్టవలసి వచ్చింది."

గురునాథంగారు అన్నారు: "వెరీ గుడ్... పరోపకారం చేయడంలో నీ తండ్రి కంటే మించిపోయేటట్లున్నావు. పరోపకారం చేస్తూ వుండాలి. దానికోసమే మన అవతారం కూడా. కానీ లోలీటా యొక్క సేవ చేయబోకు. హూ ఈజ్ దట్ గర్ల్? ఆ అమ్మాయి ఎవరు?"

గురునాథంగారు కొంచెం క్లెర జేస్తూ పెద్దగా అరుస్తూ అడిగాడు. దాంతో కొంచెం గోపీ వెనుకా ముందూ చూడడం మొదలెట్టాడు. తను అబద్ధం ఆడటం లేదంటూ గొణగటం మొదలెట్టాడు. ఇంతలోకే తల్లి లోపలినుంచి వచ్చి విరుచుకుపడింది: "ఆ లోలితా- ఫోలితాతో అల్లాటప్పా వ్యవహారం పెట్టుకున్నావంటే... జాగ్రత్త, మరేమనుకున్నావో?"

గోపీ అన్నాడు: "అయి యామ్ లవ్ యిన్ హర్..."

గురునాథంగారికి అనిపించింది: "మనవాడు ఎంత చక్కగా యింగ్లీషు మాట్లాడుతున్నాడు."

సుబ్బమ్మగారికి వళ్లు మండిపోయింది: "ఈ లవ్-బవ్ నాకవసరం లేదు. బ్యూటీపార్లర్ అమ్మాయిని అర్ధాంగిగా చేపట్టాలని చూస్తున్నావా? సిగ్గంటూ ఏమన్నా వుందా నీకు?"

గురునాథంగారు అబ్బాయికి నచ్చచెప్పాడు: "నీవు యంగ్‌మేన్‌వి. యువావస్థలో కమ్మని కలలు వస్తాయి. ప్రేమానుభవం కూడా కొంచెం పొడ చూపవచ్చు. కానీ యిటువంటి ప్రేమ తరంగాల్లో పడి తబ్బిబ్బయి జీవితం నాశనం చేసుకోకూడదు. లయిఫ్ ఈజ్ ఫర్ లివింగ్... జీవితం జీవించుటకోసం యివ్వబడింది."

గోపీ అంటాడు: "లయిఫ్ ఈజ్ ఫర్ లవింగు... జీవితం కేవలం ప్రేమించుట కోసమే. నాన్నగారూ, నేనూ ఆ అమ్మాయికి ప్రామిస్ ఇచ్చాను. ఇది నా స్వంత విషయం. మీరు నా జీవితం పాడుచేయకండి, ప్లీజ్."

సుబ్బమ్మగారు ఒక్కమాటుగా విరుచుకుపడింది: "వెధవా, సిగ్గూ బిడియం లేదూ! పో, యింట్లోంచి. ఖబర్‌దార్, స్కూటరు తీసుకెళ్లావంటే చూడు ఏం చేస్తానో...!" ఆమె గురునాథంగారికి ఆర్డరు వేసింది: "స్కూటరుకు తాళం వెయ్యండి. ఈ రోజునుంచి ఒక్క పైసా కూడా వాడికివ్వకండి. తండ్రి కష్టపడి సంపాదించిన డబ్బు కేరింతలు కొట్టుకుంటూ బయటి అమ్మాయిలకు తగలెయ్యటానికి కాదు, తెలిసిందా?"

గోపీకి చాలా కష్టమనిపించింది. నిరాశపడి లోలిటా

చిలకా గోరింకల ఆత్మహత్య

దగ్గరకు పోయాడు. లోలిటా వుత్సాహంతో అడిగింది: "కాయా, పండా?"

గోపీ దిగులుగా చెప్పాడు: "ఠన్, ఠన్ గోపాల్. మమ్మీ, పప్పా యింట్లోంచి వెళ్లగొట్టారు" గోపీ జరిగిందంతా పూసగుచ్చినట్లు లోలిటాతో చెప్పి అన్నాడు: "లోలిటా, నీవు లేకుండా నేను జీవించలేను. ఆత్మహత్య చేసుకుంటాను."

కళ్లనీళ్లు కారుస్తూ లోలిటా అన్నది: "నువ్వు లేకుండా నేను మాత్రం జీవించగలననుకుంటున్నావా? నీవు ఎక్కడో నేను అక్కడే."

గోపీ అంటాడు: "ఏదీ, నీ చేయి యిటు చాపు. మనం మన యిద్దరి చేతులు కలిపి కట్టేసి చెరువులో పడి ప్రాణ త్యాగం చేద్దాం. ఇంతకంటే వేరే ఉపాయం లేదు." గోపీకి చాలా ఆవేశం కల్గింది. తల్లి నిష్ఠూరపు మాటలు తక్కలో బల్లెంలాగా గుచ్చుకుంటున్నట్లుగా బాధ కల్గిస్తున్నాయి.

లోలిటా అన్నది: "కాని నా బ్యూటీఫార్లర్... నా చెల్లెలు రీమాకు అప్పచెప్పుతాను... తరువాత' మనం ఆత్మహత్యకు పూనుకుంటే?"



గోపీ అంటాడు: "జీవితం మీద విరక్తి పుట్టింది. త్వరలో ఈ అవతారాన్ని చాలించాలని అనిపిస్తోంది... పద, చెరువులో పడదాం! వచ్చింతర్వాత బ్యూటీ ఏమిటి, పార్లర్ ఏమిటి?"

లోలిటా అంటుంది: "ఆ...ఆ...అలాగే. కాని మనిద్దరం మన తల్లిదండ్రులకు ఒక లాస్టు లెటరు రాసి మరీ పోదాం...!"

ఇద్దరూ కూడా కడసారిగా లెటరు రాసేశారు. ఇంతట్లోకే చీకటిపడింది. గోపీ అన్నాడు: "వెధవది, ఎంత త్వరగా చీకటిపడింది... చీకట్లో ఆత్మహత్య చేసుకుంటే ఎవరికీ తెలియను కూడా తెలియదు..."

లోలిటా అం 3: "నీవు ఎవరికి తెలియజేయాలి? ఫయిర్ బ్రిగేడ్ వాళ్ళకా? ఆత్మహత్య చేసుకోటానికి చీకటేమిటి, వెలుగేమిటి?"

గోపీ అంటాడు: "కాదు...కాదు. మనం చచ్చిపోతే వెంటనే తెలిసిపోవాలి. రేపు వార్తా పత్రికలలో హెడ్ లైన్‌లో మన ఆత్మహత్య సమాచారం మొదటి పేజీలోనే ప్రకటించబడాలి."

ఇంతట్లోకే వేడి వేడి కమ్మని శనగలు, వేరుశనగలు అమ్మేవాడు అచ్చటకు వచ్చాడు. గోపీ అంటాడు: "నీకు కమ్మని శనగలంటే బహు యిష్టంగదా! ఈ లోకం విడిచిపెట్టి వెళ్లే ముందర నీ అంతిమ కోరిక తీర్చుకో..."

గోపీ ఒక రూపాయిపెట్టి శనగలు, వేరుశనగల మిక్స్చరు తీసుకున్నాడు. ఒకరి నోట్లో ఒకరు వేసుకుంటూ ఆనందంగా తిన్నారు. తరువాత లోలిటా అన్నది: "నా అంతిమ కోర్కె తీర్చావు. ఇప్పుడు నేను నీ



ప్రియదర్శి

ఆఖరి కోరిక తీరుస్తాను. అదుగో, అక్కడ అయిస్‌క్రీము అమ్ముతున్నాడు. పద, నీకు అయిస్‌క్రీము తినిపిస్తాను."

గోపీ బ్రహ్మానందభరితుడయ్యాడు. అయిస్‌క్రీము తింటూ, తింటూ, తియ్యని కబుర్లు చెప్పుకుంటూ, చెప్పుకుంటూ రాత్రి పదిగంటలయినది. గోపీ అం

పతివాడ సుధాకర్ స్మారక బహుమతులు

ఏటేటా ప్రకటించే పతివాడ సుధాకర్ స్మారక బహుమతులను ఈ సంవత్సరం ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రికలో 25 జూన్ 1985 నుంచి 25 జూన్ 1986 మధ్యకాలంలో ప్రచురించిన రచనల నుంచి ఉత్తమమైనవిగా ఎంపిక చేసిన రెండు కథలకు, మూడు కవితలకు అందజేస్తున్నాము.

మొదటి బహుమతి రు. *250* గెలుచుకున్న కథ:

గృహోన్ముఖంగా... —శ్రీ వాడ్రేవు చినవీరభద్రుడు, రాజమండ్రి

(18-4-86 ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రిక)

రు. *116* రెండవ బహుమతి గెలుపొందిన కథ:

సంగీత జ్ఞానమూ... —శ్రీగిరిరాజు విజయలక్ష్మి, హైదరాబాద్

(18-4-86 సంచిక)

రు. *116* గెలుపొందిన కవిత:

ఊలుబంతి దొర్లిపోయింది... —కుమారి కామేశ్వరి, సికింద్రాబాద్

(12-7-85 సంచిక)

రు. *75* గెలుచుకున్న కవిత:

మృత్యువు —వీరపల్లె వీణావాణి, కావలి

(31-1-86 ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రిక)

రు. *58* గెలుపొందిన కవిత

ప్రకృతి వైబం —శ్రీ అద్దేపల్లి భరత్‌కుమార్, బాపట్ల

(31-1-86 సంచిక)

—పతివాడ సూర్యనారాయణ.

టాడు: "ఇప్పుడు చెరువులో పడి చావద్దు. అది వదలి పెడదాం."

లోలిటా అంటుంది: "రైల్వే పట్టాలమీదా?"

గోపీకి ఒక్కమాటుగా శరీరం గగుర్పాటు కల్గింది. "వద్దు...వద్దు. అట్లా చేస్తే శరీరం ముక్కముక్కలయి ఎగిరిపోతుంది...!"

లోలిటా చెప్పుతుంది: "అయితే కంఠానికి వురిపోసుకొని చద్దాం. రాత్రి పన్నెండు గంటలకు ఆఖరిసారిగా ఒకరినొకరు తలుచుకుంటూ చద్దాం. నీవుమీ యింట్లో వురిపోసుకో, నేను మా యింట్లో..."

గోపీ అంటాడు: "ఒ.కే.,వెరీగుడ్ ప్లాను!"

గోపీ యింటికి వెళ్లేటప్పటికి గురునాథంగారు, సుబ్బమ్మగారు చాలా చింతా సాగరంలో మునిగితేల్తున్నారు. గోపీని చూడగానే ఎక్కడలేని ప్రాణం లేచొచ్చింది. వాళ్లు గోపీ కోసం ఒక ప్లాను తయారుచేసారు.

మర్నాడు తెల్లవారుజామునే లేచి గోపీ బయటకు వెళ్లిపోయాడు. రాత్రి పన్నెండు గంటలకు లోలిటా ఉరిపోసుకొని ప్రాణ త్యాగం చేసి వుంటుందని చాల ఆవేదన పొందాడు. పబ్లిక్ ఫోను దగ్గరకు వెళ్లి ఫోను చేసాడు. దడ, దడ కొట్టుకుంటున్న గుండెతో అడిగాడు: "హల్లో...ఎవరు?"

లోలిటా మాట్లాడుతున్నట్లు తెలుసుకొని ఆశ్చర్యపోయాడు. "హలో..... గోపీ?"

గోపీ ఆశ్చర్యానందంతో చెప్పటం మొదలెట్టాడు: "లోలిటా... నిన్న రాత్రి పన్నెండు గంటలకు ఎలెక్ట్రిక్ ఫ్యానుకు త్రాడు కట్టాను. 'కంఠానికి వురి కూడా తగిలించాను. కానీ నిన్నరాత్రి పదకొండున్నర గంటలకే లయిట్ పోయింది..! కానీ నువ్వు?"

లోలిటా జవాబిచ్చింది. "అరే, నేనయితే చాల యిరుకులో పడ్డాను. నేను రాత్రి పన్నెండు గంటలకు అలారం పెట్టి నిద్రపోయాను... మెళుకువ వచ్చిం తర్వాత లేచి చూసేటప్పటికి తెల్లారి కట్లఅయిదయింది. అసలు అలారము కీ యివ్వటమే మరిచిపోయాను. నాకు ఎంత ఆదుర్దా కల్గిందంటే, అరే, భగవంతుడా గోపీ ఉరిపోసుకొని ప్రాణత్యాగం చేసి వుంటాడే, నేను వుండిపోయానే... నేను మీ యింటికి ఫోను చేసి సమాచారం తెలుసుకుందామని ఫోను చెయ్యబోతుంటే యింతలోనే ఫోను వచ్చింది."

గోపీ అంటాడు: "సరే, ఈ రోజు సాయంత్రం కలుద్దాం. ఆత్మహత్య ఫైనల్ ప్లాను తయారు చేసేద్దాం."

గమనిక

మరణ మృదంగం 13-6-86వ సంచిక 19 వ పేజీ 2 వ కాలం ఒకటవ పేరాలో ఆఖరి లైనులో యాభై యిజ్ టూ టెన్ ఛాన్స్ వుంటి అవునా అని సవరించి చదువుకోవాలి.

ఎడిటర్

గోపీ యింటికి వెళ్లాడు. గురునాథం గారు గోపీతో అన్నాడు: "నీ మామయ్య గారి కూతురు వీణ కాశ్మీరు వెడుతోంది ప్లేనులో. ఎనిమిది రోజులలో తిరిగి వచ్చేస్తుంది. ఇంకా ఒక టికెట్టు వున్నది. నీవు కూడా వెడతావా?"

గోపీ కొంచెం ఆలోచనలో మునిగిపోయాడు. ఇంతలోకే వీణ వచ్చింది. గోపీతో అన్నది: "చూడు, రాకపోతే నా మీద ఒట్టు..."

గోపీ ఈ ప్రేమ పూర్వక ఆహ్వానం ముందర చలించిపోయాడు. ఎనిమిది రోజులయిన తరువాత కలుస్తానని లోలిటాకు వుత్తర ం వ్రాసి పడేసి గోపీ కాశ్మీరుకు వెళ్లిపోయాడు.

కాశ్మీరు, ఢిల్లీ ప్రాంతాలను పర్యటించి యిరవై రోజులయిన తరువాత గోపీ యింటికి చేరుకున్నాడు. అతను లోలిటాకు ఫోను చేసాడు:"హలో..లోలిటా..?"

లోలిటా పల్కింది: "అరే వచ్చావా? త్వరగా రావాలి... వెంటనే... పార్లర్‌కి."

గోపీ అడిగాడు: "ఎందుకు అంత తొందర?"

లోలిటా జవాబిచ్చింది: "ఒక మంచి సమాచారం వున్నది... సప్పా...." కానీ యింతట్లోకే ఫోను కట్ అయింది.

సప్పా లోలిటాను తనకిచ్చి మేరేజ్ చేయుటకు సమ్మతించియుంటాడా అని అనిపించింది గోపీకి. అట్లా కాకపోయినట్లయితే యింత సంతోషంగా వుండదు. గోపీ స్కూటరు తీసుకొని వెళ్ళాడు. లోలిటా యొక్క బ్యూటీ పార్లర్‌లోకి దూసుకుపోయాడు. లోలిటా అతనిని చూసి ఆహ్వానించటానికి పరుగెత్తుకొని ఎదరువచ్చింది: "గోపీ, చూడు... వీరు మిస్టర్ ఆనంద్...నా.... అర్థం అయింది కదూ! సప్పా తలవని తల ంపుగా యితన్ని వెతుక్కొచ్చారు... నీవు కాశ్మీరు నుంచి రావటంతోటే వెంటనే నీకు ఒక సర్‌ప్రయిజ్ యిద్దామని అనుకున్నాను. వెల తరువాత మేరేజ్ కాబోతోంది... డూ కమ్...!"

గోపీ ఆనంద్‌తో కరచాలనం చేసాడు... అతని కాళ్లూ, చేతులూ అయిస్ మాదిరిగా చల్లబడిపోయాయి.

సాయంత్రం గోపీ లోలిటాకు ఫోను చేసి చెప్పాడు "ఈ రోజు సాయంత్రం తప్పకుండా కలు... చెరువు గట్టున." లోలిటా జవాబిచ్చింది.

"అరే, ఈరోజు ఆనంద్ నాకోసం పిక్చర్‌కి టికెట్స్ బుక్ చేసాడు..."

"అప్పుడు మనం ఒకరికొకరి కోసం చావటానికి సిద్ధం అయ్యాం కదా! మన ఆత్మహత్య ప్లాను..."

"గోపీ, నా ఫరగెట్ యిట్. ఆత్మహత్య చేసుకున్నందువల్ల మనకొచ్చేదేమిటి? గోపీ భగవంతుడు జీవితమనేది సంతోషంగా జీవించట ం కోసం ప్రసాదించాడు, నష్టపరచడానికోసం కాదు.లయిఫ్ ఈజ్ ఫర్ లివింగ్.."

ట్యూబ్‌లయిట్ ప్రకాశం మాదిరిగా తండ్రి యొక్క ధర్మోపదేశం ఒక్క మాటుగా గోపీ మనసులో మెరిసింది. లయిఫ్ ఈజ్ ఫర్ లివింగ్. జీవితం జీవించటానికోసం యివ్వబడినది, అకారణంగా నాశనం చెయ్యటానికి కాదు అని.